ఖూనీ గర్భం

ఫాలాక్షుడు

లోకేశ్వరరావు పుడుతూనే అందుక్కావలసినంత లోకజ్ఞానం సంపాదించాడని అతన్ని ఎరిగున్న ఎవరైనా యిట్టే ఒప్పుకుంటారు. బారసాలనాడే పేరంటాల చేతుల్లోంచి తల్లి తీసుకుని వుయ్యాల్లో పడుకోబెడితే గుక్కపట్టి ఏడ్చాడని, చివరికో అందమైన అమ్మాయి ఎత్తుకుంటే గమ్మున వూరుకున్నాడని అతన్ని గురించి చెప్పేవాళ్లు చెప్తారు.

దినదిన ప్రవర్ధమానుడై స్కూలు కుర్రాడి సైజుకి ఎదిగేసరికి తన చుట్టూవున్న లోకాన్ని చూసి అసలు విషయం చప్పున పసిగట్టేసి, అందరిలాగా తనకూ ఏదో ఒకరోజున నిశ్చయంగా పెళ్ళయి తీరుతుందనీ, అది మానవుని దశల్లో ఒకటనీ, తప్పించుకోడం అసాధ్యమనీ, అనవసరమనీ పసికట్టి తత్సంబంధమైన పుస్తకాలు పెళ్ళికి సంబంధించిన గ్రంథాలు చిన్నచిన్నవి మొదలు శ్రీ బ్రహ్మ సైజు పుస్తకాలదాకా అవుపోసన పట్టేశాడు. ఇన్ని చదివినా తనలో శక్తి, తెలివి గ్రహించి తల్లిదండ్రులు తనకు పెళ్ళి ఏర్పాటు చేసేందుకు చింతించి, వగచి, యింకా చాలా టైముస్నందువల్ల ఆ గ్రంథాలన్నీ పునర్విమర్శచేసి వాటి మీద తన అభిప్రాయాలను రాసి మరో గ్రంథంచేసి దాచుకున్నాడు. ఆ గ్రంథాన్ని ఎలాగయినా అచ్చువేయిద్దామన్న తీవ్ర సంకల్పంతో.

ఇంకా చాలా టైముండడంవల్ల ప్రాక్టికల్ మాన్ అవుదామని నూటొక్కసారి ఆలోచించి నిర్ణయించుకున్నాడు. తల్లి దగ్గర, వూళ్లో పెళ్లవుతున్న పెళ్ళికొడుకు లందరికి తన యీడేవున్నట్టు సూచించి చూశాడు కూడా. తలిదండ్రులు బొత్తిగా అజ్ఞానంలో వున్నట్టు కనబడ్డారు.

"పెళ్లి అనేది ఎప్పుడూ చిన్న వయస్సులోనే చేసుకోవాలి. ఆ వయస్సులో చేసుకుంటేనే వయస్సు మళ్ళేసరికి పిల్లలు చేతికి అందివస్తారు" అన్న ముక్క తల్లికి తగు సమయాల్లో చెప్పాడు. ఆవిడ అవునురా అనడమేగాని, సహాయం చైలేదు. పెళ్ళిమీద తీవ్ర పునర్వ్యాసం ఒకటి రాసి ఝూమ్మని వో పత్రికకు పంపితే గోడకి కొట్టిన బంతిలా ఆ వ్యాసం, గిర్రున తిరిగొచ్చింది. లోకేశ్వరరావు పోస్టుమాన్ వెళ్లిపోయాక, కన్నీరు చొక్కాతో తుడుచుకున్నాడు.

మూడో ఫారంలోకి వచ్చిన కొత్తలో "హెమోగ్లోబిన్" అనే అద్భుత పదార్థం ఒకటి రక్తంలో వుంటుందని మాష్టారు చెప్పగా విని, జీవిలోని ఆడ మగ వ్యత్యాసం యీ హెమోగ్లోబిన్ నిష్పత్తిని బట్టి వుంటుందని వూహించి, వో సైన్సు పరీక్షలో రాస్తే ఆ సైన్సు మాష్టారు పనిమాలా పిలిచి రెండు లెంపకాయలు కొట్టి రెండు గంటలసేపు బెంచీ ఎక్కమన్నాడు. ఆ శిక్ష పూర్తయినా అతనికి శిక్ష పడిన కారణం తెలియలేదు." మేష్టర్లు

మకన్నా ఎక్కువ తెలివైన కుర్రాళ్ళను మెచ్చరు" అని వో పుస్తకంలో బంగారు వాక్యాల జాబితాలో రాసుకున్నాడు.

ఐదో ఫారంలోకి వచ్చిన కొత్తలో అతను స్త్రీ అనే విషయం మీద వో గ్రంథం రాసి, వో నోబెల్ బహుమతి కొట్టెయ్యాలని సరదాపడి, కనబడిన ఆడవాళ్ళకేసి నిశితంగా చూడ నారంభించేసరికి హెడ్మాష్టరు పేక బెత్తంతో చేతిని వాయగొట్టి "బి" సెక్షనులో పడేసి, "బేక్‌కేర్" అన్నాడు. ఆ పదానికి "జాగ్రత్త తీసుకో" అని తెలుగు చెప్పుకున్నా ఎవర్ని గురించిన జాగ్రత్త తీసుకోవాలో తెలీక మళ్ళీ ఆయననే అడిగి రెండోపెడత తన్నులు తిన్నాడు. హెడ్మాష్టరు మళ్లీ అదే ముక్క అన్నాడు.

"యస్సార్" అనేసి వచ్చేశాడు చేతులు నలుపుకుంటూ.

లోకేశ్వర్రావు నిరుత్సాహ పడలేదు. అధైర్య పడలేదు. గంట కొట్టేంతవరకూ వివిధ ప్రదేశాల్లో నించుని ఒక్క ఆడపిల్లనైనా విడువకుండా చూసేవాడు. గజగమన అన్న ముక్క ఎందుకు పుట్టిందో తెలుసుకోడానికి పూళ్ళో వున్న ఏనుగు దగ్గర రోజున్నర కాసేపా, ప్రయోజనం లేక పోయింది.

మారుతున్న నాగరికతను అతను చక్కగా పసిగట్టానని సంబర పడ్డాడు. ఒక దశలో ఆడపిల్లలకు జడ కుప్పెలు, పాంజీపట్టాలు, చెవులకు బుట్ట లోలక్కులు, కాలిచీలమండవరకూ వచ్చే పరికిణీలూ అందమని గ్రహించాడు. అలాగా జాకాలు లోలొక్కులుగా మారడం, లోలాకులు రింగులుగా మారడం, వంటి జడ క్రమ విభజన పద్ధతిలో రెండు జడలవడం చూశాడు.

ప్యూపాలా,ర్వా, ఇమగో దశల్లాగ బుట్టలోలక్కులు, లోలక్కులు, రింగుల దశ ఆడవారి అలంకరణ మార్పులని రాసుకున్నాడు.

తన జాకాల అభిరుచిని లోలొక్కుల మీదుగా రింగులకు తెచ్చుకున్నాడు. ఆనక రెండు జడలంటేనూ తెగ అభిమాన పడ్డాడు. ఒక జడలోనే బారెడు పువ్వులు పెట్టడం, ఒకే చేతికి గాజులు వేసుకోడం పొడుగుపాటి పరికిణీ (వాళ్ళక్కయ్యలది) కట్టడం వో నైలాను వోణి వేసుకోడం, వోణి జారకపోయినా అప్పుడప్పుడు లెక్కగా పైకి తోసుకోడం, మేటెడు పుస్తకాలను పిల్లాణ్ణి ఎత్తుకున్నట్టు ఎత్తుకోడం— అన్నీ అతను గమనించాడు.

చీరకట్టు విధానాలను నిశితంగా పరిశీలించాడు. కుచ్చెళ్లన్నీ మధ్యకు వచ్చేలా కట్టడం, లేక ఎడమ పక్కకి బొత్తుగా వచ్చేలా కట్టడం, పైట చెంగును బొడ్లో ఒకసారి, జాకట్టులో ఒకసారి దూర్చడం అన్నీ గ్రహించాడు.

దరిమిలాను ఐదోఫారం రెండోసారి తప్పి, లాఘవంగా మూడోసారికి ప్యాసయి, స్కూలు ఫైనలుకు వచ్చేసరికి చదువు మీద విరక్తి కలిగి చదువు పేరు చెపితే వికారం కలగసాగింది. కానీ కన కార్యక్రమాలకు స్కూలంత మంచి పరిక్షేత్రం దొరకదని గ్రహించి, చదువుకునేందుకు గాక పోయినా, స్కూలుకు వెళ్ళితీరాలని నిశ్చయించుకున్నాడు.

తన గ్రంథాన్ని తనొక్కడే చూసి ఆనందించకూడదనీ, లోగానికి, గ్రంథానికి పబ్లిసిటీ అవసరమనీ గ్రహించి నమ్మకమైన యిద్దరు స్నేహితులకు చూపించి, వాళ్ళ సలహామీద అందులో కొన్ని మచ్చుతునకలు నాటి- ఈనాటి స్త్రీలు, అనే శీర్షిక మీద పంపించాడు. ఆశీర్షిక బెజవాడ పత్రిక ప్రచురించే సరికి ఎలక్షన్సులో గెలిచిన యమ్మెల్యేలాగ పుబ్బిపోయి, స్నేహబృందం పొగడ్తలన్నీ స్వీకరించి, దీపాల వేళ దాటి, ఇంటికి వెళ్ళేసరికి తండ్రి తనకోసం గడపదగ్గర కాసుకున్న సంగతి గ్రహించి, ఇంతసత్ పుత్రుని కన్నందుకాయన ఆనందిస్తూ తనరాకకోసం ఎదురు చూస్తున్నాడని సంతోషించాడు. జుట్టుపుచ్చుకుని రెండు తన్నేవరకూ అతనికి మైకం వదలలేదు.

తలిదండ్రులు తమ పిల్లలను పొగడరని,పొగడరాదనీ, మహాకవి భ రవి అంతటవాడినే తండ్రి పొగడలేదని, దాంతో కసితో భార్యని తండ్రిని హత్యచేయబూని, ఆనక పశ్చాత్తాపపడ్డాడని బామ్మచెప్పిన కథను మననం చేసుకుంటూ తను అలాంటి కొడుకు కానందుకు తన తండ్రి అదృష్టమేకారణం అనితీర్మానించుకున్నాడు.

తను సేకరించిన విషయాలన్ని తిరగరాసి, న్యూయార్క్‌కి పంపితే రవీంద్రునికివచ్చిన నోబెల్ బహుమతి వంటిది తనకి వస్తుందని వో స్నేహితుడు చెప్పిన, చేసిన ప్రోత్సాహంతో రాయబోయి, విషయం ఇంగ్లీషులో రాయాలని తెలిసికాస్త, నోబెల్ బహుమతియిచ్చేవారి ఎడ్రసు తెలియక కాస్త నిరుత్సాహ పడ్డాడు.

స్కూలు దాటి కాలేజీలో జేరేసరికి అతని విజ్ఞానం విర్రవీగింది. ఏదైనా ఒకవిషయం చూడగానే శాస్త్రవేత్తలు అది ఎందుకు అలావుంది అనేకారణాన్ని అన్వేషిస్తారని కెమిస్ట్రీ మాస్టారన్న ముక్క అతని గుండెలకి నాటుకు పోయింది. డార్విన్, ఎవోగాడ్రో



న్యూటన్, మాల్థస్‌వంటి వారు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎదుర్కొని పరీక్ష చేసి, కృతార్థులై,లోకానికి విజ్ఞానభిక్ష పెట్టారని తెలుసుకుని, తనూ లోకానికి అలాటి భిక్షపెట్టేతీరాలని వాడెపడో అన్నట్టు తన ది కారణజన్మ అనీ నమ్మాడు.

ఆలోగా జాకట్టు ఫ్యాషను మారింది.

కారణాంతరాలు వల్ల వరుసగా మూడురోజులు కాలేజీమానీ, నాలుగోవాడు కాలేజీకి వచ్చిన లోకేశ్వర రావు పులికిన్నపడి, ఫీనాబొడ్డు అని పీవుచరుచుకున్నాడు. వెనకాల గుండీలున్న జాకట్టుకు ఆ గుండీలు ఆడవాళ్లు ఎలాపెట్టుకుంటారా అని ఆశ్చర్యపోయి తన చొక్కాకి వెనక గుండీలు వున్నట్టు వూహించుకుని చేతులు వెనక్కు అందించేసరికి కుడిచై కాలేజ్‌మని యురుకు పట్టింది. దాంతో అతని బుర్రకి చక్కని సమాధానం తోచింది.

అమెరికాలోని హవాయిలోనో మరెక్కడో ఒక సాంప్రదాయమో ఆచారమో... అండర్‌స్టాండింగ్ (యీ పదానికి సరయిన తెలుగు లేదని అతను మిత్రులతో వాదించేవాడు) లాటిదో వుంటుందని ఎప్పుడో ఎక్కడో చదివినది గుర్తువచ్చింది. వో పువ్వుగనుక కుడిచెవి భాగంలో పెట్టుకుంటే —ఆ ఆడవారు ప్రియునికోసం వేచివున్నట్టు.. పువ్వు ఎడమ చెవిలో పెట్టుకుని వుంటే మాకు ప్రియుడు వుండనే వున్నాడు అన్నట్టు అర్థం వస్తుందని చదివాడు. ఆ థియరీ యీ జాకట్టులకు ప్రవేశపెట్టి చూశాడు. వూహ సరిపోయినట్టనిపించింది.

వెనక గుండీలున్న జాకట్టు తొడుక్కుంటే 'మాకు పెళ్ళి అవబోతోందనో, అయ్యిందనో లేక ప్రియుడున్నాడనో వోహించుకోవాలని, ఎవరికివారు వెనుకనున్న గుండీలు పెట్టుకోలేరని, ఊరకవైన జాకట్టు తొడుక్కోడం వల్ల తమ భావిజీవితం నిర్ణయమయినట్టు ఎదుటివారికి నోటితో చెప్పవలసిన పనిలేకుండా సునిశితంగా అర్థం అవుతుందనీ అతను తన బృందానికి నివేదించాడు.

'హవురా' అన్నారు మిత్రులు ముక్తకంఠాలతో.

వోనెల వారలో తనవూహ తప్పని గ్రహించి, కొయ్యబారిపోయాడు. వేసంగి సెలవులకు చిన్నన్న గారింటికి వెళ్ళినప్పుడు పక్కింటి లావుపాటి అమ్మాయి వెనకగుండీలు తన సొంతచేతులతో అతి సునాయాసంగా పెట్టుకోడం స్వయంగాచూశాడు. చేతులు వెనక్కు అంతలా వొంగుతాయని అతనెన్నడూ అనుకోలేదు. ముద్దబంతి పూవులాటి ఆపిల్లగుండీలను పెట్టుకోడం చూస్తే, గమ్మున వెళ్ళిపోయిం చేదామనిపించింది. మగ పుట్టుక పుట్టినందుకు ఆమాత్రం సహాయం చేకపోవడం అవమానమనిపించింది. అలా గుండీలు పెట్టుకుంటున్న ఆపిల్ల తనని చూసి, సిగ్గుపడి, గంభీరంగానవ్వి, వోణి ఎగసందోసుకుంటూ వెళ్ళిపోడం చూసి నీరుకారిపోయాడు. ఆసాయంత్రమే ఒక స్త్రీ అలా సిగ్గుపడి, గంభీరంగా నవ్వి, వోణి సరిచేసుకుని వెళ్ళిపోవడానికి అర్థంఏమిటి అని తర్కించి, వితర్కించి,చివ

ప్రశ్నావళి' శీర్షికకి ప్రశ్నలను పంపేవారు కవరుమీద స్పష్టంగా 'ప్రశ్నావళి,' ఆంధ్ర పవిత్ర వార పత్రిక, మద్రాసు — 1.' అని వ్రాయుకోరుతున్నాము.— సం॥





నాయిడా చెల్లింపు పద్ధతిన నెలకు రు. 10 రక్షణ ట్రాన్సిస్టర్ పొందండి!

World Famous Powerfull

"నేషనల్ 70" సరికొత్త జపాన్ మాడల్ ఆకర్షణీయమైనది, నూనె గంది. డయల్ లైట్ గల ఆల్ వర్ల్డ్ 3 బ్యాండ్ ట్రాన్సిస్టర్. ప్రతి గ్రామానికి పట్టణానికి పంపగలం. త్వరపడండి.

WRITE YOUR LETTER TODAY

MUSIC & SOUND (N)
P. BOX 1576, DELHI-6

భూమే గుండ్రం

రికి అది ప్రేమ అని తెల్సుకున్నాడు.

'ప్రేమ' అని మురిసి పోయాడు.

'ఐ. సీ.' అనుకున్నాడు చుట్టూచూసి.

మూడు రోజులు ఆమెను వీలైనన్ని సార్లు చూసి, అమె తనకేసి అదోలా చూసినప్పుడల్లా కనిపెట్టి నాలుగోనాడు నీళ్ళ బావిదగ్గర, 'సుధ నిన్ను నేను ప్రేమించాను. పెళ్ళికూడా చేసుకుంటాను. యస్ ఐవిల్' అన్నాడు. సూటిగా ముక్కుసూటిగా వ్యాపారసరళిలో. (మాటలకు బలవుండాలంటే చివర ఇంగ్లీషు పదాలు జోడించాలి అతని నమ్మకం) సుధ గులకరాళ్ళమీద పారే గంగ(గంగానదికాదు) లా నవ్వింది. 'ఏడిపినట్టుంది అంది. బాధిపడినట్టు మరోసారి నవ్వింది.

'ఏం? వై' అన్నాడతను.

'ఏవేవుంది? పోయి, పోయినిన్నా పెళ్ళిచేసుకునేది? ప్చ్—నీకు ప్రేమించడం రాకపోతే పీడాపోయింది, కనీసం ప్రేమించినట్టు నటించడం కూడారాదు. ఆడదాని మనస్సు ఏ అంత తేలికగా దొరికేవస్తువా? లోవ్వ్రంప్ నీకు లోకజ్ఞానం లేదు' అనివవ్వేసింది.

తనసలా చులకన చెయ్యడానికి చిన్నినాటి నుంచీ తనతో ఆమెకి వున్న చనువే కారణం అని నచ్చచెప్పకున్నా, తనను ప్రేమించడం చాతకాదని అన్న ముక్కుకు ఢీలా పడిపోయాడు.

ఆ రాత్రి ఏకధాటిగా ఏవేవో శాపనార్థాలు పెడుతున్నా చిన్నాన్న తనని చూసి, ఛాటీ తనవేపు తిప్పేవరకూ అవి తనకు చెందిన తిట్లని అతను గ్రహించ లేదు. 'ఛీ..... మనింటా వంటా లేని లాటి బుద్ధులు. ఛీ— ఛీ— ఛీచ్చీ చీ చిచీ ఛీ' అనరివాడు ఆయన. చిన్నాన్న తిట్లు అర్థంఅయినా, అసలీ విషయం ఆయన ఎలా తెలిసిందో మాత్రం అతనికి తెలలేదు.

అదే వేసంగులకు మేనమామ యింటికి వెళ్ళే సరికి ఆయన ఆల్ ఫ్రెడ్ హిచ్‌కాక్‌లా చూస్తూ 'ఏరా: చాలా పెద్దవాడివయి పోయావట్నే, నీ వాన్న సంపాదించి దాచుకున్న గౌరవాన్ని టోకున తగలెట్టడానికి పూనుకున్నావా ఏం?' అనేశాడు. తలదించి జేబులో దాచుకుంటే బాగుణ్ణన్నంత సిగ్గేసింది లోకేశ్వరావుకి. కానీ, కుదరక పూర్కున్నాడు.

ఆ రోజు సాయంత్రం పబ్లిక్ పార్కుకి వెళ్ళి చిన్నతనంలో స్కూలు రోజుల్లో తనని ఏడిపించిన ఫజలున్నీసాబీగాన్నీ, కాలేజీలో తనని అందరి ఎదుటా 'ఫూల్' అని, ప్రిన్సిపాల్ వరకూ వెళ్ళి గొడవ చేసిన సుబ్బులక్ష్మినీ, లోకజ్ఞానం లేదన్న సుధామయినీ కసితీరా తిట్టి, ఇంటికి వచ్చి, దాబా మీద కూర్చుని తరువాయి కానిచ్చి, తన తెలివిని విశదీకరించుకుంటుండగా 'ఏవ్టి బావా: తీవ్రంగా ఆలోచిస్తున్నావ్. ఆ సుధామయి విషయమేనా' అంటూ ఉమ మేడమీదికి వచ్చింది.

లోకేశ్వరావు వులిక్కిపడి, కప్పిపుచ్చుకుంటూ, 'ప్చ్... లేదే ఐ మీన్.... నీ గురించే యుపెనో'

అన్నాడు. ఉమ కిలకిలా నవ్వింది.

లోకేశ్వరావు ఉరుకు చూశాడు.

తలంటి పోసుకున్న చిక్కు, విరగకుంటున్న దాబా పిట్టగోడకు పొట్ట అనింది, దూరాన్నుంచి వినిపిస్తున్న పాటకు లయగా కుదిరాయి పూరు తోంది.

లోకేశ్వరావు హృదయం భగ్గుమని పిడికిలి బూడిదయ్యింది. మనస్సు ఎదోగాడ్రా! మీంది తెనాలి రామకృష్ణుని నీడ వాలింది. పరాయానికి పద్యం గుర్తురాక, జుట్టు పీక్కున్నాడు. ఆడదాళ్ళ అందం ఎన్నివిధాలో అతనికి అంతు చిక్కకపోయింది.

నన్నని సున్నటి మెడ, తెంభాలంటి నడ, గుండ్రని భుజాలు, వెడల్పుంటి ఎద్దు, చక్కని నన్నని అతి నాజూకైన నడుము.....

బాబో నే బ్రతకజాలను అనుకున్నాడు. హృదయం మెగ్నీషియం తీగలా భగ్గున బూడిదయ్యింది.

ఉమని తన గుండెకు హత్తుకోవాలని, అతి సుకుమారంగా ముద్దు పెట్టుకోవాలని పించింది. 'హా ఉమా..... నీవు నా దానవే సుమా' అనుకున్నాడు. నిట్టూర్పు శబ్దం ఎలా కొంచెం ఎక్కువయి, ఉమ వెనక్కి తిరిగి, 'ఏం బావా, పూహా ప్రపంచంలో నుంచి పూడిపడు. ఫోజానికి వేళయ్యింది' అని నవ్వుతూ వెళ్ళిపోయింది.

లోకేశ్వరావు వో పేమ గుర్తొచ్చేవరకూ బుర్ర గోక్కున్నాడు. కోపంకొద్దీ ఆ పేమని పటుక్కున చంపేసి మేడ దిగాడు. ఆ రాత్రి ఉమ అతని కిలా డ్యాన్సు చేసింది. నమస్కారం, సుందరం, మదనా, ఆపటాని పాడింది. చేయిపట్టి లేపుతూ బిగుపోలరా, రారా, పన్నేలరా, ఏరా, అని పిడ్చింది. నిద్ర మెలకువ వచ్చి చుట్టూచూసి, తన మంచం క్రింద పడుకున్న పూర కుక్కను వో లాగు తున్నాడు. కళ్ళు మూసుకుని, కల కంటున్నా (రానికి తెలుగు బాగుండదని అతని వాదన.) అల్వాలి కోరుకున్నాడు.

నిద్రలో అదేరాత్రి అప్పుంలంటంన్న ఉమను,



గబ్బిలం గురించి తెలుసుకోబోయే ముందు అది—తల్లక్రిందుల పక్షి అని మనం పిలిచినా— నిజానికి పక్షి కాదని మనలాగే స్తన్యజీవి అని గ్రహించాలి. అదీ మనలాగే పిల్లలని కని పాలిచ్చి పెంచుతుంది ఒకే ఒక జత అంగాలు, మనకు చేతులుగా మారితే దానికి రెక్కలుగా మారాయి. నాలుగువ్రేళ్ళు —బొటనవ్రేలు మినహా మిగతావి— సన్నగా పొడవుగా గొడుగు ఊచలకు మల్లే అయిపోయాయి. దానికి అతికి చర్మం పొర ఏర్పరిచింది. రెక్క తయారయింది. మనకు రెక్కలు రావాలని కలల్లోను; కథల్లోను ఊహించినట్టుగా అయింది. అయితే దీనికి కొన్ని కోట్ల సంవత్సరాల పరిణామ కాలం పట్టింది.

వెనక జతకాళ్ళు పక్షికిలాగా కూడా ఉండవు. వాటిమీద నిలబడలేదు. అందుకని కొమ్మలకు, గోడలకి రాళ్లకు పట్టి తల్లక్రిందులుగా వ్రేలాడుతుంది.

గబ్బిలాల్లో కొన్ని పెద్దవి. సాధారణంగా ఇవి పళ్లమీద ఆధారపడి ఉంటాయి. సాయంకాలం పోయి, రాత్రి పూట తిని, ఉదయాన్నే తిరిగివచ్చి విశ్రాంతి తీసికొంటాయి. చిన్న గబ్బిలాలు మరికొన్ని జాతులున్నాయి. ఇవి పురుగుల్ని పట్టి తింటాయి. పగలంతా గుంపుల్లో చెట్లకు అతుక్కుంటాయి. సాయంకాలం పురుగులు ఎగిరేసమయంలో సునాయాసంగా నేర్పుగా పట్టుకొంటాయి. దక్షిణమెరికాలో కొన్ని ఘోరమైన గబ్బిలాలు ఉన్నాయి. వీటిని 'వ్యాంపైర్' గబ్బిలాలు అంటారు. వీటి ఆహారం జంతువుల ఉదుకు రక్తం. కోళ్ళు, గుర్రాలు, పశువులు మాత్రమేకాక మనుషుల రక్తాలుకూడా తాగుతాయి. శరీరానికి తన దంతాలతో గాటు పెట్టి 'బొటబొట'కారే రక్తాన్ని పీల్చేసుకొంటుంది.

కోళ్లపింఛాల్ని కోస్తే; అతిసున్నితమైన భాగంకాబట్టి రక్తం బాగా స్రావం అవుతుంది. మనిషి పాదాల చర్మాన్ని అడ్డంగా కోస్తుంది. ఈ కోత తక్కువనొప్పిని కల్గించడమేకాక ఎక్కువ రక్తనాళాల్ని కోస్తుంది. పడక బట్టలు రక్తంతో తడవడం గమనించగలం గాని, కోతబాధ తెలియదు. రక్తం నిలవకి లోపల సచింకూడా ఉంది. వీలైనంత నిలవ చేసుకొంటుంది. మళ్లీ ఎప్పుడో అవకాశం!

అన్నిటికన్న ముఖ్యమైన విషయం ఒకటి ఉంది. గబ్బిలాలు చీకట్లో, గుహల్లో 'దారీ తెన్నూ తెలియని పరిసరాల్లో' అతిసునాయాసంగా ఎగురుతాయి. చీకట్లో ఎగురుతూ గోడకు గుద్దుకోకుండా వెనక్కి తిరిగిపోవడం గమనించే ఉంటాం. గబ్బిలాలకి 'రాడార్' నిర్మాణం ఉంది. అది కొన్ని వబ్రాలను, మన చెవికికూడా

(VIII వ పేజీ చూడండి)

భూమే గుండ్రం

జడవేసుకుంటున్న ఉమను, వేసేసుకున్న ఉమను అనేక రకరకాల ఉమలను యిష్టం వచ్చినట్టు చూశాడు.

తెల్లటి ఉలిపిరి బట్టలు తొడుక్కుని గాలిలో ఎలుగెత్తి నా రాజా... వో వో నా రాణి..అని పాడినట్టు కలగన్నాడు.

పులికిక్కిపడి లేచాడు.

ఏవిటా గావుకేకలూరి అని మామయ్య సుందరించేసరికి లేచి కూర్చుని, బాగా తెల్లవారిన వైనం పసిగట్టాడు. భోజనాలు వేళకల్లా ఉమని తను పెళ్ళి చేసుకుని తీరాలని తెగ నిశ్చయించుకుని, ఉమని నాకిచ్చి పెళ్ళిచైరా..అని మేనమామని అడగబోయి క్రింది పెదవి కొరుక్కున్నాడు.

ప్రాణం జిల్లార్చుకుపోయింది.

ఏమిటలా అవుతున్నావ్ అని అత్తయ్య సుందరించేసరికి 'ఎబ్బే.. ఎబ్బెబ్బే ఏంలేదు' అన్నాడు.



స్త్రీలకు పురుషుల మీద రెట్టింపు జీర్ణశక్తి, నాలుగు రెట్లు తెలివితేటలు, ఆరు రెట్లు సాహసము, ఎనిమిది రెట్లు కామము వుంటుందని తనెక్కడో చదివిన తాత్పర్యం గుర్తు తెచ్చుకుని, ఆ శాస్త్ర రీత్యా ఉమ తనని ఎనిమిది రెట్లు ఎక్కువగా ప్రేమిస్తూ వుండి వుండాలని నిర్ణయించుకున్నారు.

తన మనస్సులోకి సరో విషయం చూడనీల్లేకుండా చెడానికి అడ్డమైన యింగ్లీషు సినిమాలు ఏకధాటిన చూడసాగాడు. మూడోనాడు రెండో ఆట సినిమాకి వెళ్ళి ఆ రద్దీకి అబ్బురపడి, ఇండియాలో దారిద్ర్యంలా వ్యాపించిన బ్లాక్ మార్కెట్టు సహాయంతో పరుగెట్టుకువెళ్ళి సీటులో కూర్చున్నాడు.

హాల్లో స్థిరపడి, వాస్తవంలోకి వచ్చి, వెండి తెర మీద వంపులు చూపిస్తూ కొంచెం తెరచిన విసిన కర్ర వాడిస్తున్న యువతికి కేవలం వంటి మీద

ఇట్టి లేవలేదని నిశ్చయించుకుని, నరదాకి పక్క వాడితో ఏ పావలా పందెం కడదామని, పక్కకి చూడబోయి, ముందుకు చూసి అట్టే వుండి పోయాడు కంచు విగ్రహంలా.

ఎదురు వరసలో కూర్చున్న అమ్మాయి ఉమలా వుండి, చూస్తుండగా ఉమే అయిపోయింది.. ఉమ పక్కన తన బదులు మరో వరవురుషుడు వుండటం చూసి, కెవ్వున కేక వేయబోయి, నిభాయించుకున్నాడు లోకేశ్వర్రావు.

కోపంతో 'రాస్కెల్' అని గొణిగాడు.

'వాట్' అనరిచాడు పక్కనాయన.

'ఎబ్బె..ఐబిగాన్..యుసి..వాట్సై టెల్యూయూజ్ దిస్.. యుటేజెబగ్.. హా.. ఎబగ్' అన్నాడు. అవతల తను పూర్తిగానే వినలేదు యీ వ్యాఖ్య. లోకేశ్వర్రావు ముడుచుకుని కూర్చున్నాడు.

ఇంటర్వెల్‌లో అతన్ని చూసిన ఉమ 'బావా' అని పిలిచి, ఆ పక్క శాల్తీని చూపించి, 'ఇతను ఇతనే మా బావ' అని చెప్పి 'ఇతను గౌసు రబ్బానీ' అంది కుప్పంగా. గౌసురబ్బానీ నవ్వాడు.

వాటిఫ్ అందా నునుకుని మానేశాడు.

ఉమ కళ్ళు నవ్వాయి.

సినిమా అయ్యాక గౌసు రబ్బానీకి టాటా చెప్పి, దారిలో లోకేశ్వర్రావుకి గౌసురబ్బానీ గురించి ముత్యం మూడు మాటలు చెప్పి 'ఐ లైక్ హిమ్' అంది కుప్పంగా.

'ఐసీ' అనుకున్నాడు లోకేశ్వర్రావు.

'అమ్మా నాన్నా వప్పుకోరనుకో. బట్ సోవాట్? ఇలాటి వాటిలో సలహా తీసుకోకూడదనుకో. ఏవంటావ్?' అంది.

'నా సలహా అదే— యూసీ— ఎవరి సలహా తీసుకోకూడదు' అన్నాడతను.

మూడోనాడు మైలెక్కుతూ కూడా అదే ముక్క అన్నాడు. మైలెక్కి స్వగృహానికి చేరిన రెండు నెలలకు తల్లి లోకేశ్వర్రావుని పిలిచి, 'ఒరే లోకం, విన్నావా పాపం! ఉమ ఎవరో సాయిబుతో లేచి పోయిందట' అంది. లోకేశ్వర్రావు రామాయణం విన్నంత హాయిగా విని 'నేననుకుంటూనే వున్నాను' అన్నాడు.

అతని తల్లి ఆశ్చర్యపడి, 'ఏవిట్రా నువ్వు అనేది!' అంది. లోకేశ్వర్రావు తబ్బిబ్బయి, సర్దుకుని, 'ఏవిటి ఏవంటావు.. నే వినలేదు. ఏవిటో ఆలోచిస్తున్నాను. ఏవిటి ఉమ లేచిపోయిందా? ఛ ఎవరన్నారు? తప్పయి వుంటుంది. ఉమలాటిది కాదు' అన్నాడు బుకాయింపుగా.

అతని తల్లి బుర్ర సున్నితంగా బాదుకుంది.

'నువ్వో మాలోకంరా. ఇదిగో మీ మామయ్య రాశాడు పాపం!!' అంటూ కవరు అతని ఒళ్లో పడేసి, వెళ్ళిపోయింది.

కవరు చూసి, తెలుసుకోవలసిన దేమి లేదని గ్రహించిన లోకేశ్వర్రావు ఎందుకైనా మంచిదని చదివి, నిట్టూర్చాడు.

తనకు ఏమీ తెలీదని, తనుత్త మాలోకం అనీ మొదటిసారిగా అతనికి మనస్సులో నమ్మకం ఏర్పడింది. ●

సపట్
మలామ్

తామర, గజ్జి, విడుము
పాదములమీద మడియు వేళ్ల మధ్య వగుళ్లకు
పోగొట్టుటకు దివ్యమైనది.

SAPAT & CO., BOMBAY 2.

B.P. TEL.

ఎజెంట్లు— [illegible]
లకింగ్‌హాం పేట, విజయవాడ—2.

ఫోస్‌ఫోమిన్,
శక్తిని పెంపొందించును
ఆకలిని అధికముచేయును
సహనశక్తిని
హెచ్చించును,
శరీరముయొక్క రోగనిరోధక శక్తిని
ఎక్కువ చేయును

అవును —
కుటుంబము అంతటికి
ఫోస్‌ఫోమిన్
వల్ల ఆరోగ్యము కలుగును.

ఫోస్‌ఫోమిన్...ఐ కాంప్లెక్స్ విటమినులు మల్టివిటమిన్ గ్లిసరోఫాస్ ఫేట్లూగల అకువచ్చని పండ్ల రుచిగల టానిక్.

SQUIBB SARABHAI CHEMICALS

® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్, [illegible]

shilpi sc 50/877